ఎర్రవరం ఆలయానికి ఎంపీ రవిచంద్ర సతీమణి విరాళం

వద్దిరాజు విజయలక్ష్మిని సత్కరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

కోదాడ, డిసెంబర్ 29: మండలంలోని ఎర్రవరం బాల ఉగ్రనరసింహస్వామి ఆలయ నిర్మాణానికి రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర సతీమణి విజయలక్ష్మి రూ.1,01,116 విరాళంగా అందజేశారు. ఆదివారం ఎర్రవరంలో నర్సింహస్వామిని దర్శించుకున్న ఆమె, అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ జగన్నాథం, సభ్యుడు రామారావు, ఆలయ ప్రతినిధులకు విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో విజయలక్ష్మిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంగిశెట్టి పద్మ పాల్గొన్నారు.

మంత్రి వర్గం నుంచి అమిత్ షాను బర్తరఫ్ చేయాలి

- సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి

సమావేశంలో మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి

సూర్యాపేట టౌన్, డిసెంబర్ 29: రాజ్యాంగాన్ని రూపుమాపాలనే ఆర్ఎస్ఎస్, బీజేపీ కుట్రలో భాగంగానే కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి అన్నారు. కేంద్ర మంత్రి వర్గం నుంచి అమిత్ షాను తక్షణమే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక లక్ష్మి గార్డెన్స్‌లో జరిగిన సీపీఎం జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ రాజ్యాంగం స్థానంలో మనువాదాన్ని ప్రవేశపెట్టాలని చూస్తుందని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కొలిశెట్టి యాదగిరి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, ముల్కలపల్లి రాములు, నాగారపు పాండు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, ఎం.శేఖర్, జె.నరసింహారావు, వి.రవి, పి.సత్యం, కె. శంకర్‌రెడ్డి, బి.శ్రీనివాస్, పి.వెంకట్‌రెడ్డి, షేక్ యాకూబ్, బ్రహ్మం, పాండునాయక్, సైదులు, అనంత ప్రకాశ్, ముత్యాలు, బి.వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, డి.శ్రీకాంత్, రజిత, విజయలక్ష్మి, బచ్చలకూరి స్వరాజ్యం, చినపంగి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

'జాన్‌పహాడ్ చెరువును రిజర్వాయర్‌గా మార్చాలి'

పాలకవీడు, డిసెంబర్ 29: మండలంలోని గుండెబోయిన గూడెం గ్రామంలో కృష్ణా నదిపై చేపట్టిన జాన్‌పహాడ్ లిఫ్ట్ ద్వారా జాన్‌పహాడ్ చెరువును నీటితో నింపి చెరువును రిజర్వాయర్‌గా మార్చాలని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు సుబ్బారావు ఆధ్వర్యంలో గ్రామస్తులు, రైతులు ఐడీసీ డీఈ నవీకాంత్‌ను కోరారు. ఆదివారం జాన్‌పహాడ్ గ్రామంలో జాన్‌పహాడ్ లిఫ్ట్‌పై రైతులతో డీఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాగు, తాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలంటే జాన్‌పహాడ్ చెరువును రిజర్వాయర్‌గా మార్చాలని డీఈని కోరారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, రైతులు కోటయ్య, పుల్లారావు, ఆంజనేయులు, సైదామస్తాన్ పాల్గొన్నారు.

'రైతులతో అనుచితంగా ప్రవర్తించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి'

కోదాడ రూరల్, డిసెంబర్ 29: మండలంలోని కూచిపూడి గ్రామ రైతుల పట్ల కోదాడ డివిజన్ రెవెన్యూ అధికారులు అనుచితంగా ప్రవర్తిస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు కోరారు. ఈ మేరకు ఆదివారం కూచిపూడిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రైతులు మాట్లాడారు. గ్రామంలోని సర్వే నంబర్ 225లోని 9 ఎకరాల భూమిని గత 75 ఏళ్లుగా 23 మంది రైతులు సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. కాగా, ఆ భూమి ప్రభుత్వానిది అని స్థానిక అధికార పార్టీ నాయకులు ఫిర్యాదు చేయడంతో అధికారులు బోర్డులు ఏర్పాటు చేయించేందుకు రాగా ఇటీవల కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కలెక్టర్ ఆదేశాలతో విచారణకు వచ్చిన రెవెన్యూ అధికారులు.. రైతుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేశారని, భూములు తిరిగి తీసుకునే హక్కు తమకు ఉందని బెదిరింపులకు పాల్పడుతున్నారని, మహిళల పట్ల కూడా అగౌరవంగా మాట్లాడుతున్నారని ఆరోపించారు. ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని వారు కోరారు. శెట్టి రమేశ్, సతీశ్, వెంకటనారాయణ, చంద్రయ్య, సత్యనారాయణ, గోపి, తిరపతయ్య, పెరుమాళ్ల మట్టయ్య, దేవయ్య, కొండల్‌రావు, సురేశ్, నరేశ్, విజయరావు, మోహన్‌సాయి, శివ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

'విద్యార్థి ఉద్యమాలకు దిక్సూచి ఎస్ఎఫ్ఐ'

సూర్యాపేట టౌన్, డిసెంబర్ 29: విద్యార్థి ఉద్యమాలకు దిక్సూచి ఎస్ఎఫ్ఐ అని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్‌వర్మ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ల రోడ్డులో పలు కళాశాలలు, వసతి గృహాల్లో ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ.. విద్యార్థుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఎన్నో పోరాటాలను సాగిస్తూ దేశంలోనే అతి పెద్ద విద్యార్థి సంఘంగా ఎస్ఎఫ్ఐ అవతరించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బానోతు వినోద్‌కుమార్, నాయకులు అక్కినపల్లి వినయ్, మనోహర్, రఘు, గోపి, వేణు, అరవింద్, మనీష, స్వాతి, కల్యాణి, సౌజన్య, స్వప్న పాల్గొన్నారు.

విద్యార్థి కుటుంబానికి బీఆర్ఎస్ నాయకుల ఆర్థిక సాయం

ఆర్థిక సాయం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అర్వపల్లి, డిసెంబర్ 29: మండలంలోని పర్సాయపల్లి గ్రామానికి చెందిన కుంచం అనిరుధ్ స్థానిక ప్రాథమిక పాఠశాలలో చదువుతున్నాడు. పాఠశాల విరామ సమయంలో ఆడుకుంటూ ప్రమాదవశాత్తు కింది పడిపోవడంతో చేయి విరిగి ఆపరేషన్ జరిగింది. వారిది నిరుపేద కుటుంబం కావడంతో గ్రామ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు స్పందించి ఆదివారం రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు కొప్పుల భరత్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ఎర్ర నర్సయ్య, మాజీ ఎంపీటీసీలు గీతా సురేశ్, తోట కృష్ణ, కళా నరసయ్య, మాజీ గ్రంథాలయ చైర్మన్ యుగంధర్, అంకిరెడ్డి లింగయ్య, బీసీ సెల్ మండలాధ్యక్షుడు మిర్యాల వెంకన్న, మాజీ రైతు కోఆర్డినేటర్ తొట్టె లింగయ్య, శ్రీను, వెంకన్న, ప్రభాకర్, రేణుక, శారద, ప్రియాంక, రాజా, రాందాస్, వీరయ్య, హరీశ్, రవి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్లను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. 8977639662 / 8977639663.
NT-338986-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

నల్లగొండ: 9182777626	నల్లగొండ: 9182777635	దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059	సూర్యాపేట: 9182777630	భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059	కోదాడ: 9182777630	చౌటుప్పల్: 9182777638

మట్టి తవ్వకాన్ని అడ్డుకున్న గ్రామస్తులు

మట్టి తవ్వకాన్ని అడ్డుకుంటున్న కూచిపూడి గ్రామస్తులు

కోదాడ రూరల్, డిసెంబర్ 29: ప్రభుత్వ భూమిలో అక్రమంగా చేపడుతున్న మట్టి తవ్వకాన్ని గ్రామస్తులు అడ్డుకున్నారు. వివరాలిలా ఉన్నాయి.. మండలంలోని కూచిపూడి గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 541 నుంచి 549 వరకు నాలుగున్నర ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. కాగా, కొందరు ప్రభుత్వ అనుమతులు తీసుకోకుండానే రాత్రి, పగలు అనే తేడా లేకుండా భారీ యంత్రాలతో మట్టిని టిప్పర్లతో తరలిస్తున్నారు. గ్రామస్తులు ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా వారి నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో ఆదివారం మట్టి తవ్వకాన్ని అడ్డుకున్నారు. సమాచారం అందుకున్న రెవెన్యూ ఏఆర్ఐ శశిధర్, ఎంఆర్ఐ రాజేశ్ ఘటనా స్థలానికి చేరుకున్నారు. అధికారుల రాకతో వాహనాల డ్రైవర్లు, మట్టి మాఫియా బ్యాచ్ జారుకున్నారు. అధికారులు పంచనామా నిర్వహించి వాహనాలను పోలీసులకు అప్పగించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూచిపూడి గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

'ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి'

అవగాహన కల్పిస్తున్న గ్రీన్‌క్లబ్ సభ్యులు

సూర్యాపేట టౌన్, డిసెంబర్ 29: పర్యావరణ పరిరక్షణలో భాగంగా గ్రీన్‌క్లబ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని నెహ్రూ నగర్‌లో ఆదివారం గ్రీన్‌వాక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ వాడొద్దని, ఇంకుడు గుంతలు నిర్మించాలని, ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలని అవగాహన కల్పిస్తూ ప్రతి ఇంటికి స్టిక్కర్లు వేయడంతో పాటు కరపత్రాలు పంపిణీ చేశారు. గ్రీన్‌క్లబ్ సభ్యులు ముప్పారపు నరేందర్, తోట కిరణ్, బొలిశెట్టి మధు, మారం పవిత్ర, వందనపు శ్రీదేవి, దేవరశెట్టి నాగరాజు, అనంతుల సువర్ణ, యామా రజిని, దారం శ్రీనివాస్, అంజన్‌ప్రసాద్, రవిచంద్ర, ఎం.శ్యామ్, టి.రామచంద్రయ్య, సంపత్, ఆర్.సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నాగుల్ మీరా కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న స్నేహితులు

పాలకవీడు, డిసెంబర్ 29: మండలంలోని బొత్తలపాలెం గ్రామానికి చెందిన షేక్ నాగుల్ మీరా (32) అనే వ్యక్తి రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఎస్ఐ లక్ష్మీనారాయణ కథనం ప్రకారం.. నాగుల్ మీరా వృత్తిరీత్యా లారీ డ్రైవర్. ఈ నెల 15న పాలకవీడు నుంచి బొత్తలపాలెం గ్రామానికి బైక్‌పై వెళ్తున్న క్రమంలో అదుపుతప్పి కింద పడగా తలకు బలమైన గాయాలయ్యాయి. దీంతో చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించగా ఆదివారం మృతిచెందాడు.

ఆర్థిక సాయం

మృతిచెందిన నాగుల్ మీరా కుటుంబానికి బొత్తలపాలెం గ్రామస్తులు, అతని స్నేహితులు, లారీ డ్రైవర్లు కలిసి రూ.67 వేల ఆర్థిక సాయం అందజేశారు.

మంత్రి ఉత్తమ్ పీఏ పేరుతో ఫేక్ కాల్..కేసు నమోదు

నేరేడుచర్ల, డిసెంబర్ 29: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పీఏ అంటూ ఇద్దరు ఐసీడీఎస్ సూపర్‌వైజర్లకు ఓ గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేసిన ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రవీందర్ తెలిపారు. ఎస్ఐ వెల్లడించిన వివరాల ప్రకారం.. ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు రమాదేవి, యశోదకు గత అక్టోబర్ 29న మంత్రి ఉత్తమ్ పీఏనని ఓ వ్యక్తి ఫోన్ చేశాడు. ఆయా మండలాల్లోని అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల పోస్టుల ఖాళీల వివరాలను వాట్సాప్ మెసేజ్ చేయాలని సూచించాడు. దీంతో వారికి అనుమానం వచ్చి ఫోన్ కాల్ గురించి వాకబు చేయగా ఫేక్ కాల్ అని తెలిసింది. దీంతో సూపర్‌వైజర్ల ఫిర్యాదు మేరకు ఆదివారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రవీందర్ తెలిపారు.

కోదాడ పబ్లిక్ క్లబ్ కార్యవర్గం ఎన్నిక

కోదాడ పబ్లిక్ క్లబ్ నూతన పాలకవర్గం

కోదాడ, డిసెంబర్ 29: కోదాడ పబ్లిక్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. క్లబ్ ఆడిటోరియంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఎన్నికల అధికారి ఎస్ఆర్‌కే. మూర్తి సమక్షంలో ఏకగ్రీవంగా పాత కమిటీనే కొనసాగిస్తూ తీర్మానించారు. అధ్యక్షుడిగా గాయం పట్టాభిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా వేనేపల్లి సత్యనారాయణ, కార్యదర్శిగా బొల్లు రాంబాబు, జాయింట్ కార్యదర్శిగా చింతపాటి శేఖర్, కార్యవర్గ సభ్యులుగా ఓరుగంటి రవి, గుండపునేని వేణుగోపాలరావు, గుడిబండ్ల రాజన్, కారుమంచి సత్యనారాయణ, పాశం నాగిరెడ్డి, పసుపులేటి నాగేశ్వరరావు, నర్రా వంశీ కృష్ణను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు మాట్లాడుతూ.. నూతన కార్యవర్గం క్లబ్ అభివృద్ధికి కృషి చేస్తూ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు

- జిల్లా గ్రంథాలయ చైర్మన్ రామారావు


హుజూర్‌నగర్‌లో గ్రంథాలయాన్ని పరిశీలిస్తున్న జిల్లా గ్రంథాలయ చైర్మన్ రామారావు

హుజూర్‌నగర్, డిసెంబర్ 29: గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. పట్టణంలోని గ్రంథాలయాన్ని ఆదివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. త్వరలో నూతన గ్రంథాలయాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ శ్రీధర్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

అమిత్ షా వ్యాఖ్యలపై నేడు వామపక్ష పార్టీల నిరసన

సూర్యాపేట టౌన్, డిసెంబర్ 29: రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ 10 వామపక్ష పార్టీల పిలుపు మేరకు నేడు జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్‌కుమార్, సీపీఐ జిల్లా కమిటీ సభ్యుడు బూర వెంకటేశ్వర్లు, ఏసీపీఐయూ జిల్లా కార్యదర్శి నజీర్ కోరారు. ఈ మేరకు ఆదివారం స్థానిక సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నిరసనలో ప్రజాస్వామికవాదులు పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరి రావు, ముల్కపల్లి రాములు, కోట గోపి, కునుకుంట్ల సైదులు, పిడమర్తి భరత్, దంతాల రాంబాబు పాల్గొన్నారు.

'తెలంగాణ ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించాలి'

తుంగతుర్తి, డిసెంబర్ 29: తెలంగాణ ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించాలని మలిదశ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం వ్యవస్థాపకుడు సామ అంజిరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం మండల కేంద్రంలోని పద్మశాలీ సంఘం భవనంలో మండల ఉద్యమకారుల బాధ్యుడు ఎలగందుల మల్లేశ్ నేత ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉద్యమకారులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, 250 గజాల్లో ఇల్లు కట్టించి ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో మలిదశ ఉద్యమకారులు సగ్గం మల్లయ్య, కొత్తగట్టు యాకయ్య, సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, ఉప్పుల నాగమల్లు, నల్లబెల్లి వెంకటేశ్, అఖిల్, వంశీ, గోపగాని వెంకన్న, సాయిగౌడ్, శంకర్, రాములు, సోమయ్య, చాంద్‌పాష తదితరులు పాల్గొన్నారు.

హిందీ ఉపాధ్యాయురాలి పోస్ట్ భర్తీకి దరఖాస్తులు

గరిడేపల్లి, డిసెంబర్ 29: గరిడేపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఖాళీగా ఉన్న హిందీ ఉపాధ్యాయురాలి పోస్ట్‌ను తాత్కాలిక పద్ధతిలో భర్తీ చేసేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి పానుగోతు చత్రునాయక్ తెలిపారు. ఆదివారం గరిడేపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడారు. అర్హులు ఈ నెల 31వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఎంపికైన వారికి నెలకు రూ.18 వేలు వేతనం ఇవ్వనున్నట్లు వెల్లడించారు.

నేడు వ్యవసాయ మార్కెట్‌కు సెలవు

తిరుమలగిరి, డిసెంబర్ 29: అమావాస్య సందర్భంగా నేడు తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్‌కు సెలవు ప్రకటించినట్లు మార్కెట్ కార్యదర్శి శ్రీధర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరిగి మంగళవారం ఉదయం 5 గంటల నుంచి 10 గంటల లోపు రైతులు ధాన్యం తీసుకొచ్చేందుకు అనుమతించనున్నట్లు తెలిపారు.

వ్యభిచార గృహాలపై పోలీసుల దాడులు

- ఆరుగురి అరెస్ట్

కోదాడ రూరల్, డిసెంబర్ 29: కోదాడ పట్టణంలోని నయానగర్, శ్రీమన్నారాయణ కాలనీల్లో నిర్వహిస్తున్న వ్యభిచార గృహాలపై ఆదివారం పట్టణ పోలీసులు దాడులు చేసి ఆరుగురిని అరెస్ట్ చేశారు. పట్టణ సీఐ రాము తెలిపిన వివరాల ప్రకారం.. నలుగురు మహిళలు ఇండ్లను అద్దెకు తీసుకొని వ్యభిచారం నిర్వహిస్తున్నారన్న సమాచారం మేరకు దాడులు చేసినట్లు తెలిపారు. నలుగురు మహిళలతో పాటు ఇద్దరు విటులను అరెస్ట్ చేసి, వారి నుంచి 6 సెల్‌ఫోన్లు, రూ.1,500 నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు సీఐ వెల్లడించారు.

నేటితో ముగియనున్న ఓపెన్ టెన్త్ అడ్మిషన్ల గడువు

నూతనకల్, డిసెంబర్ 29: తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్ల గడువు నేటితో ముగియనుందని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామలునాయక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు పాఠశాలలో సంప్రదించాలని తెలిపారు.

చేనేత ఐక్యవేదిక ఉపాధ్యక్షుడిగా నరసింహారావు

కోదాడ, డిసెంబర్ 29: రాష్ట్ర చేనేత ఐక్యవేదిక ఉపాధ్యక్షుడిగా కోదాడ పట్టణానికి చెందిన కొంగర నరసింహారావు నియమితులయ్యారు. ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన సంఘం సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీరమోహన్ ఆధ్వర్యంలో నరసింహారావును ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆయనతో పాటు కోదాడ నియోజకవర్గానికి చెందిన మరికొందరికి జిల్లా కార్యవర్గంలో చోటు దక్కింది. జిల్లా ప్రచార కార్యదర్శిగా గొర్రె రాజేశ్, కార్యదర్శిగా పిచికల కోటయ్యతో పాటు చిట్టిప్రోలు కనకయ్య, నక్క చంద్రశేఖర్ జిల్లా కార్యవర్గంలో చోటు దక్కించుకున్నారు.

ప్రజా సమస్యలపై పోరాటాలు

- పూర్వ మిత్ర మండలి ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్

సూర్యాపేట టౌన్, డిసెంబర్ 29: సూర్యాపేట పూర్వ మిత్ర మండలిని బలోపేతం చేసి ప్రజా సమస్యలపై పోరాటం చేస్తామని ప్రధాన కార్యదర్శి బయ్య మల్లికార్జున్ అన్నారు. మిత్ర మండలి ప్రథమ వార్షికోత్సవాన్ని ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం మిత్ర మండలి నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా వై.నర్సయ్య, అధ్యక్షుడిగా నల్లగుంట్ల అయోధ్య, ఉపాధ్యక్షుడిగా నల్లపాటి అప్పారావు, ప్రధాన కార్యదర్శిగా బయ్య మల్లికార్జున్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా షేక్ సైదులు, జాయింట్ సెక్రటరీగా మాదంశెట్టి నాగేశ్వర్ రావు, అడిషనల్ సెక్రటరీగా సట్టు వెంకన్న, కల్చరల్ సెక్రటరీగా గుండ్ల కొమురయ్య, పబ్లిసిటీ కార్యదర్శిగా తన్నీరు యాదగిరి, కోశాధికారిగా గీసా రాంచందర్‌తో పాటు కార్యదర్శివర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

బౌద్ధ క్షేత్రాన్ని కుటుంబ సమేతంగా సందర్శించిన ఎస్పీ

బౌద్ధ క్షేత్రాన్ని సందర్శించి వివరాలు తెలుసుకుంటున్న ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్

నాగారం, డిసెంబర్ 29: మండల పరిధి ఫణిగిరిలోని బౌద్ధ క్షేత్రాన్ని ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ ఆదివారం కుటుంబ సమేతంగా సందర్శించారు. కొండపైన మ్యూజియంలోని బౌద్ధ సంపదను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్కియాలజీ విభాగం ఏడీ నాగలక్ష్మి, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రఘువీర్‌రెడ్డి, ఎస్ఐ ఐలయ్య, కానిస్టేబుళ్లు ఎల్లయ్య, నరసింహారావు, దుర్గాప్రసాద్, బౌద్ధ క్షేత్ర సిబ్బంది యాకయ్య, కార్తీక్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

దేశానికి దిశానిర్దేశం చేసిన మేధావి అంబేద్కర్

- మందకృష్ణ మాదిగ

ఈటూరులో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మందకృష్ణ మాదిగ

సూర్యాపేట టౌన్, డిసెంబర్ 29: దేశానికి దిశానిర్దేశం చేసిన మేధావి అంబేద్కర్ అని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, మహాజన సోషలిస్టు పార్టీ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. నాగారం మండలంలోని ఈటూరు గ్రామంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్.అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలను ఆదివారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సమాజంలో అసమానతలను, అంటరానితనాన్ని నిర్మూలించేందుకు అహర్నిశలు శ్రమించి భారత రాజ్యాంగాన్ని రాశారని అన్నారు. దేశంలోని బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడ్డారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పేరాల పూలమ్మ, సోమయ్య, ఏపూరి సోమన్న, ప్రొఫెసర్ పురుషోత్తం, శ్రీరాములు, గుండు కృష్ణ, పేరాల చిన్న యాదగిరి, కవులు, కళాకారులు, ప్రజలు పాల్గొన్నారు.

'శాంతిభద్రతలకు విఘాతం కలిగించొద్దు'

పాలకవీడు, డిసెంబర్ 29: ప్రజలు నూతన సంవత్సర వేడుకల పేరుతో శాంతి భద్రతలకు విఘాతం కలిగించొద్దని, వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ఐ లక్ష్మీనారాయణ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

మునగాల: వేడుకల పేరుతో అల్లర్లు సృష్టిస్తే ఉపేక్షించేది లేదని ఎస్ఐ ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు. ఆదివారం పోలీస్ స్టేషన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. మైనర్లు బైక్‌లు నడుపుతూ పట్టుబడితే తల్లిదండ్రులపై కేసులు పెడతామని తెలిపారు.

యోగా సాధకులకు సన్మానం

సూర్యాపేట టౌన్, డిసెంబర్ 29: ఈ నెల 22న కరీంనగర్‌లో జరిగిన యోగా పోటీల్లో విజేతలుగా నిలిచిన యోగా సాధకులను ఆదివారం సూర్యాపేట ఉన్నత యోగా శిక్షణ కేంద్రంలో యోగా గురువు చాడ పాపిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఐ కుశలవ, సంత్ నిరంకార్ సంస్థ అధ్యక్షురాలు కడారి సరళ, డాక్టర్ నిర్మల్‌కుమార్ మాట్లాడుతూ.. యోగాతో ఆరోగ్యంతో పాటు క్రమశిక్షణ, ఓపిక అలవడుతుందని తెలిపారు. శారీరకంగానే కాకుండా మానసికంగా కూడా ఎంతో ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యోగా సాధకులు భాస్కరాచారి, సుదర్శన్‌రెడ్డి, సుధాకర్, మమత, వి.లింగయ్య, మల్లారెడ్డి, గోరంట్ల శ్రీనివాస్, బాణాల శ్రీనివా